ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 06.12.2025 సమయం : 18.10

1. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. SLBC ప్రాజెక్టును తమ హయాంలోనే పూర్తి చేస్తామని దేవరకొండ సభలో స్పష్టం చేశారు.

2. హైదరాబాద్ లో ఈ నెల 8 ,9 తేదీల్లో నిర్వహించే అంతర్జాతీయ ఆర్థిక సదస్సుకు ఏర్పాట్లు పూర్తికావచ్చాయి. వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

3. కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విత్తన చట్ట ముసాయిదాలో 13 అంశాలకు సవరణలు సూచించినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆచార్య అల్దాస్ జానయ్య చెప్పారు.

4. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

**CM - దేవరకొండ**

అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పేదవాడికి సంక్షేమానికి కట్టుబడిన తమ ప్రభుత్వం రాష్ట్రంలో 3.10 కోట్ల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తోందని.. దేశంలో రేషన్ కార్డుపై సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆయన ఈ సాయంత్రం నల్గొండ జిల్లా దేవరకొండలో బహిరంగ సభలో ప్రసంగించారు. ఎన్నికల హామీల మేరకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్తగా పెద్ద సంఖ్యలో రేషన్ కార్డులు ఇచ్చినట్లు చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన SLBC ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు పట్టించుకోలేదని ఆరోపించారు. ఈ ప్రాజెక్టును తమ ప్రభుత్వమే పూర్తి చేసి నల్గొండ జిల్లాకు నీళ్లందిస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

అంతకముందు దేవరకొండ నియోజకవర్గంలో 23 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. మహిళా సంఘాలకు సుమారు 11.34 కోట్ల రూపాయల విలువగల బ్యాంకు లింకేజీ చెక్కులను అందజేశారు.

రాష్ట్రమంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి , శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

బైట్- రేవంత్ రెడ్డి

పీటీసీ

గ్లోబల్ సమ్మిట్

హైదరాబాద్ లో ఈ నెల 8 ,9 తేదీల్లో నిర్వహించే అంతర్జాతీయ ఆర్థిక సదస్సుకు ఏర్పాట్లు పూర్తికావోచ్చాయి. దేశవిదేశాల నుంచి తరలివచ్చే ప్రముఖులతో వివిధ అంశాలపై 27 ప్రత్యేక సెషన్లు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. రంగారెడ్డి జిల్లా మీర్ ఖాన్ పేట ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సు జరుగుతుంది. దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక దిగ్గజాలతో పాటు సినీ, క్రీడా రంగ ప్రముఖులు సదస్సుకు హాజరవుతారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల వ్యవస్థగా రూపొందించేందుకు ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ డాక్యుమెంట్ ను 9వ తేదీ సాయంత్రం ఆవిష్కరిస్తారు.

ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరుకావల్సిందిగా పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానాలు వెళ్లాయి. ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, జమ్మూకాశ్మీర్, జార్ఖండ్, అస్సాం రాష్ట్రాల ముఖ్యమంత్రులు , చంద్రబాబు నాయుడు, స్టాలిన్ , ఒమర్ అబ్దుల్లా , హేమంత్ సోరేన్ , బిశ్వశర్మలకు రాష్ట్రప్రభుత్వం నుంచి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జూపల్లి కృష్ణరావు ఆహ్వాన పత్రికలు

అందజేశారు. కేంద్రహోంశాఖ సహాయమంత్రి బండిసంజయ్ కుమార్ కు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఈరోజు కరీంనగర్ లో ఆహ్వానపత్రిక అందజేశారు.

Desk

Seed Act Draft:

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విత్తన చట్ట ముసాయిదాలో 13 అంశాలకు సవరణ సూచించినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆచార్య అల్దాస్ జానయ్య చెప్పారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ భాగస్వాములతో చర్చించిన తర్వాత ఈ సవరణలు సూచించినట్లు తెలిపారు. హైదరాబాద్ లో ఆయన ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతులు, రైతు ప్రయోజనాలు కోరేవారు ఈ సవరణలపై ఈ నెల 11వ తేదీలోగా కేంద్ర ప్రభుత్వానికి తమ అభిప్రాయాలూ తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. దాదాపు ఆరు దశాబ్దాల తర్వాత చేపట్టిన విత్తన చట్ట సవరణలను దీర్ఘకాలిక రైతు ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చేపట్టాలని అభిప్రాయపడ్డారు. విత్తన చట్టాన్ని క్షేత్ర స్థాయిలో రాష్ట్రాలే అమలు చేయాల్సి ఉందన్న ప్రొఫెసర్ జానయ్య అన్నారు. తెలుగు రాష్ట్రాలలో రైతులకు నకిలీ విత్తనాల నుంచి భద్రత , బీమా, కల్పించాలని, రైతులకు నష్టపరిహారం ఉండేలా అంశాలను పొందుపరచాలని సూచించారు. విదేశాలనుంచి నేరుగా దిగుమతి అయ్యే విత్తనాలను స్థానిక పరిస్థితుల్లో కనీసం రెండు పంటలను పరీక్షించేలా చట్టంలో అవకాశం కల్పించాలని అభిప్రాయ పడ్డారు.

(Soundbyte- ప్రొ జానయ్య తెలుగు-English)

కాగా రైతులు కొత్త వితన చట్ట ముసాయిదాపై విశ్వవిద్యాలయం సూచించిన సవరణలను వెబ్సైట్ లో ఉంచామని , రైతులు కూడా తమ అభిప్రాయాలను విస్తృత స్థాయిలో కేంద్రానికి jsseed-agri@gov.in అనే మెయిల్ ద్వారా తెలియజేయాలని ప్రొఫెసర్ జానయ్య కోరారు.

-----MSL.

IMDSports Meet:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం 16వ అఖిలభారత IMD వార్షిక స్పోర్ట్స్ మీట్ కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఎల్లుండి నుంచి నాలుగు రోజులపాటు నగరంలోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగే ఈ పోటీలలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన 350 మంది క్రీడాకారులు పాల్గొనున్నారు. క్రికెట్ , టేబుల్ టెన్నిస్ , బ్యాడ్మింటన్, షూటింగ్ బాల్ , చెస్, వాలీబాల్, క్యారమ్స్ విభాగాలలో మహిళలు , పురుషులకోసం ఈ పోటీలు జరుగుతాయి. ప్రారంభోత్సవానికి జాతీయ హాకీ క్రీడాకారుడు M ముకేష్ కుమార్ హాజరుకానున్నట్లు , అలాగే ముగింపు ఉత్సవాలలో IMD డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మొహాపాత్ర పాల్గొనున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు.

----MSL

అంబేడ్కర్ వర్ధంతి:

భారత రత్న బీఆర్ అంబేడ్కర్ 71వ మహా పరి నిర్వాణ్ దివస్ సందర్భంగా ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. జాతి

నిర్మాణానికి ఆయన చేసిన నిరూపమాన సేవలను గుర్తు చేసుకున్నారు. సామాజిక న్యాయం , సాధికారిత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ ఫౌండేషన్ ఏటా మహా పరి నిర్వాణ్ దివస్ ను నిర్వహిస్తుంది.

అంబేడ్కర్ - సంగారెడ్డి:

సంగారెడ్డిలో డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి రాష్ట్ర వైద్యారోగ్యశాఖ శాఖ మంత్రి నివాళులర్పించారు.

అంబేడ్కర్ - కామారెడ్డి

అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం పరితపించిన గొప్ప రాజనీతిజ్ఞుడు డా.బి.ఆర్.అంబేడ్కర్ అని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు , బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ రోజు అంబేడ్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని బాన్సువాడ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జుక్కల్ లో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

అంబేడ్కర్- తలసాని

హైదరాబాద్ బన్సీలాల్ పేటలోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద గల అంబేడ్కర్ , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు మాజీమంత్రి , సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

యాదవ్  ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.            అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం అన్ని రంగాలలో       ,  అన్ని వర్గాల వారికి అవకాశాలను కల్పిస్తోందని గుర్తు చేశారు.

అంబేద్కర్-జనగామ

జనగామ ఆర్టీసీ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధన్వంతి లకావత్ కూడా నివాళులర్పించారు.

పీటీసీ-జనగామ, పీటీసీ....సంగారెడ్డి పీటీసీ హైదరాబాద్ పీటీసీ...కామారెడ్డి

బీజేపీ సమావేశం

రాష్ట్రప్రభుత్వం ఎన్నికల హామీలలో విఫలమైనందున రేపు హైదరాబాద్ ధర్నాచౌక్ లో తమ పార్టీ నేతలతో మహా ధర్నా నిర్వహిస్తామని బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎం. రామచందర్ రావు చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై గడిచినప్పటికీ.. హామీలు అమలు కావట్లేదని ఆయన నిరసన వ్యక్తం చేశారు.

Desk

హోంగార్డు డే:

హోంగార్డుల వ్యవస్థాపక దినోత్సవాన్ని ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా జరుపుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణతోపాటు అత్యవసర పరిస్థితుల్లో హోంగార్డులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన హోంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

హోంగార్డ్ డే-కామారెడ్డి

కామరెడ్డి  జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర   ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు అమూల్య సేవలు అందిస్తున్నారని అన్నారు.  63వ హోమ్ గార్డ్స్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.విధుల్లో ఎలాంటి రిమార్కులు లేకుండా ప్రతిభ కనబరిచిన హోమ్ గార్డులకు ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.

హోంగార్డు- ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ లో హోంగార్డు దినోత్సవానికి జిల్లా ఎస్పీ నీతికా పంత్ హాజరయ్యారు. పోలీసు ప్రధాన కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ఉత్తమ హోంగార్డులను ఈ సందర్భంగా సత్కరించారు.

ఉమ్మడి వరంగల్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో జరిగిన హోంగార్డుల దినోత్సవానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల్లో రాణించిన హోంగార్డులకు బహుమతులు, ఉత్తమ సేవలు అందించిన హోంగార్డులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో హోంగార్డుల సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు.

పీటీసీ...కామారెడ్డి పీటీసీ-ఆసీఫాబాద్, పీటీసీ వరంగల్

అరెస్ట్-ఖమ్మం

ఖమ్మం జల్లా సత్తుపల్లి అటవీ శాఖ రేంజ్ లో 5 జింకలను వేటాడి చంపిన ఘటనకు సంబంధించి నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ చేసినట్లు జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్ధ్ విక్రమ్ సింగ్ తెలిపారు. అటవీ శాఖలో ఔట్ సోర్స్ ఉద్యోగి మద్దతుతో కొందరు గత నెల 24 , ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ఆయన ఈరోజ విలేకరులకు తెలిపారు. వేటకు ఉపయోగించిన నాటు తుపాకులను, ఒక 4 వీల్ వాహనం సీజ్ చేసి నిందితులను జైలు కు పంపించామని తెలిపారు.

సౌండ్ బైట్...

సిద్ధార్థ్ విక్రమ్ సింగ్

పీటీసీ...ఖమ్మం

వాతావరణం

రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల పాటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ రాత్రి నుంచి  చలిగాలులు తీవ్రత మరింత పెరుగుతుందని      , ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఆసిఫాబాద్ జిల్లాలలోని సిర్పూర్ లో ఈ రోజు ఉదయం      6 గంటలకు అత్యల్పంగా  8.1 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్  , నిజమాబాద్, సంగారెడ్డి, వికారాబాద్, మెదక్ జిల్లాల్లో పది డిగ్రీల లోపే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

పీఎస్

పంచాయతీ ఎన్నికలు

జనగామ

జనగామ జిల్లాలో ఎన్నికలు జరగాల్సిన పంచాయతీలతో పాటు ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీల్లో కూడా ఎన్నికలు ముగిసేంత వరకూ కోడ్ అమల్లో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమాళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీలకు ఈ నెల 11 , 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగుతుంది. జిల్లాలోని ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.

పంచాయతీ- నిర్మల్

నిర్మల్ జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ సిబ్బందికి ఈరోజు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. పోలింగ్ సజావుగా సాగేలా , సిబ్బంది పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

పంచాయతీ-రాజన్నసిరిసిల్ల

రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఎన్నికల సూక్ష్మ పరిశీలకులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. పోలింగ్ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా జరగడంలో సూక్షపరిశీలకుల పాత్ర ప్రధానమైందని జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ , ఎన్నికల అధికారి గరీమ అగర్వాల్ అన్నారు.

పంచాయతీ-భువనగిరి

గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణాతరగతులకు గైర్హాజరయ్యే అధికారులపై సస్పెన్షన్ వేటు తప్పదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హన్మంతరావు హెచ్చరించారు. ఈ నెల 11న ఎన్నికలు జరిగే మండలాలకు సంబంధించిన ఎన్నికల సిబ్బందికి ఈరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.

పీటీసీ-జనగామ, పీటీసీ నిర్మల్, పీటీసీ యాదాద్రి, పీటీసీ సిరిసిల్ల,

బండి సంజయ్:

జాతీయ స్థాయికి ఎంపికైన కరీంనగర్ జిల్లా యోగా క్రీడాకారులను కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల రంగారెడ్డి జిల్లాల్లో నిర్వహించిన పోటీల్లో ఎంపికైన ఈ క్రీడాకారులు.. రాంచీలో ఈ నెల 27 నుంచి 4 రోజుల పాటు జరిగే జాతీయస్థాయి యోగా పోటీలో పాల్గొంటారు.

పీటీసీ కరీంనగర్

కిసాన్ మేళా

మానవాళికి హాని కలిగించే రసాయన ఎరువులకు బదులు సేంద్రియ ఎరువులు జీవ సంబంధ పురుగు మందులు ఉపయోగించాలని సూర్యాపేట జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి రైతులకు సూచించారు.ఈ రోజు ప్రపంచ మృత్తిక దినోత్సవం జిల్లాలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై కిసాన్ మేళాలో ఆయన మాట్లాడుతూ , సమగ్ర వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ... నేల కోతను అరికట్టి , నీటిని సమర్థవంతంగా వినియోగించాలని అన్నారు. పంట మార్పిడి , అంతరపంటలు, సాగు విధానాల కొనసాగింపుతో నేల కోతను అరికట్టవచ్చని చెప్పారు. కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త నరేశ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీటీసీ...నల్లగొండ

ఏసీబీ అరెస్టు

హన్మకొండ అదనపు కలెక్టర్ జిల్లా , ఇన్చార్జి విద్యా శాఖ అధికారి వెంకట్ రెడ్డి విద్యా సంస్థ యాజమాన్యం నుంచి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు. ఒక పాఠశాల అనుమతి పునరుద్ధరణకు 60 వేల రూపాయలు తీసుకుంటుండగా ముందస్తు సమాచారం మేరకు ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు.

పీటీసీ...వరంగల్